పేరులోననేమి...

జ్యేష్ఠ

(మ)నిషి కుంచేగర్వంలో సగం అందమైన పేరులోని మాధుర్యం వస్తుంది." తమ్ముడు సీరియస్‌గా ...డు, టేబిల్ ప్రక్క ఉపన్యాసకుడిలో రొమ్మువిరుచుకు నిలబడి. పదిమంది ...లా అలా నోళ్లు తెరుచుకుని వాడి ...క్కులోని కర్కశత్వాన్ని ఆస్వా...ంచేస్తున్నారు.

"మనిషి అదృష్టం ఎటువంటిదో పేరును వినగానే మనిషిని చూడకుండానే తెలియాలి." తిరిగి అదే ధోరణిలో మొదటి వాక్యం పూర్తయిన నిమిషానికి మొదలు పెట్టాడు. వీడేదో ప్రజాసమస్య – సినీతార వివాహం లాంటిది – తీసుకు మాట్లాడుతున్నాడని తీర్మానించుకున్నాను. వీడు రాజకీయ నాయకుడయ్యే దురదృష్టం తప్పదనిపించింది.

"ఉదాహరణకు నా గొడవే తీసుకోండి"

"తేలు, తేలు!" అన్నారు సభలోంచి. అందరూ మూగారు. తాత్కాలికంగా ఉపన్యాసం ఆగిపోయింది.

అదీ! అసలువిషయం మొదలైందన్నమాట–! – అనుకున్నాను. ఈమధ్య ప్రతివాళ్లకీ– పెద్దవాళ్లకీ–చిన్నవాళ్లకీ ఓ అలవాటు పట్టుకుంది. అదే వాళ్ల వ్యక్తిగత సమస్యలను ప్రజాసమస్యలుగా చెయ్యడం. 'అతని 'కి విజయవాడలోనే ఎక్కువ అప్పులవాళ్లుండడంవల్లనో అతని కూతురు మావగారు ఆ ఊరిలో పలుకుబడిగల పెద్దమనిషి కావడంవల్లనో ఆ ఊరంటే యావజ్జీవ ద్వేషం జనిస్తుంది. అతను అందుకని తనజిల్లాకి జిల్లా పుకార్ల ఉత్పత్తిదార్ల సంఘం సెక్రటరీ హోదాలోనో ధూమపాన సమాజం కార్యనిర్వాహకుడిగానో ఓ ప్రకటన చేస్తాడు. '...తీర్మానించడమైనది......కావున విజయవాడ రాజధానికి ఎంతమాత్రము తగదు.' అది ఏదో పత్రిక చిట్టచివరి పేజీ అట్టడుగులైనుకి అరంగుళం పైనపడుతుంది.

"నళినీదేవి? చూడండి ఎంతబాగుందో!" తమ్ముడు వృశ్చిక సంహార సంరంభంలో సంప్రాప్తించిన దడా, ఒణుకూ సర్దుకున్నాక, ఆ సాహసకృత్యంలో ఉద్భవించిన చెమట తుడుచుకుంటూ అన్నాడు.

శ్రోతల్లో ఇద్దరు "ఎంత బాగుంటుందో. ఎం...త బాగుంటుందో" అని ఏక కంఠంతో గట్టిగా అరిచారు. తమ్ముడు నోరు పొడవు రెట్టింపు తెరిచాడు. ఇంతకీ ఆ ఇద్దరూ మెచ్చుకోనేది సమావేశానంతరం ఇవ్వబోయే స్వీట్ రుచిని!

"ఆ పేరెంత తియ్యగా ఉంది! లేదూ!" తమ్ముడు అర్థిస్తున్నట్లు అందరి కళ్లల్లోకీ చూస్తూ ముందుకు ఒంగి మరీ అన్నాడు. ఇందాకటి యిద్దరు కుర్రాళ్లూ "తియ్యగానే వుంటుంది. మాకు లేదూ! మాకు లేదూ!!" అన్నారు యేడుపు గొంతుకలను మేళవించి. "ఉంది వుంది" నేను వాళ్ళదగ్గరకు వెళ్లి నెమ్మదిగా అన్నాను. వాళ్లు భయంతో ఆరిపోయిన పెదిమల్ని తడుపుకుంటూ, స్వీట్‌ను స్మరించుకుని "ఉంది, ఉంది...ఉంది, వుంది" అన్నారు ఉత్సాహంగా. వాళ్లు చివరివరకు ఉత్సాహంగానే వున్నారు.

"పేరు వినగానే మనిషి స్వరూపం మనసులో మసలాలి" తమ్ముడు నెమ్మదిగా అన్నాడు. "అందమైన పేరు వినపడితే ఒళ్లు పులకరించిపోతుంది" ప్రతివాక్యానికి తరువాత అవసరమైన వ్యవధినిస్తూఅంటున్నాడు. మా క్లాసులో మురళీధర్ అని వొకడుండేవాడు. రిజల్ట్సు చూస్తుంటే వాడి మొహం చూసి "అన్ని పార్టుల్లోనూ పోయిందికాబోలు పాపం" అనుకున్నాను. వాడు ఫస్టుక్లాస్లో పేసయ్యాడట. తమ్ముడిమాట నమ్మితే వాడి పేరు ఏవిచారధర్ అనో విషాదమూర్తి అనో విలాపకాంత్ అనో ఉండాలి.

'రామమోహనరావు! చూడండి. ఈపేరెంత మధురంగావుందో! ఈపేరు వింటూవుంటే మీకెవరు కనిపిస్తున్నారు? ఓ తెల్లని సన్నని, పొడుగైన, అందమైనవ్యక్తి మృదువైన చిరునవ్వుతో మధురమైన కంఠస్వరంతో..." తమ్ముడు సభికుల అభిప్రాయంకోసం చూస్తున్నాడు. వాళ్ళల్లోంచి ఓ ఎనిమిదేళ్ళ చొక్కాలేని పంకభూషిత చిద్విలాసస్వరూపుడు, అశ్రుభాసిత వదనుడు కాలకాయిడు ముక్కుపుటాల నెగరేస్తూ, జారిపోయే లాగు లాక్కుంటూ బయటకు పరుగెత్తేడు "మా అన్నయ్య పేరు రామమోహనరావే" అంటూ.

సినీమాల్లో హంతకుడి దర్శనం ముందు ఆర్కెస్ట్రా నోరుమూసుకుంటే వచ్చే నైశ్శబ్ద్యం ఆగదిని ఆవరించింది. అందరూ ఊపిరి బిగపట్టి రెప్పవాల్చకుండా ఆ ద్వారం వేపు చూస్తున్నారు.

హఠాత్తుగా "నేను ఏహోటల్లోనూ పని చెయ్యలేదండి ఐనా మైసూర్ పాక్ బాగా చేస్తానండి. మీకెలా తెలిసిందండి నాసంగతి" అంటూ ఓ రోలరులాంటి నల్లనివ్యక్తి నల్లటి పళ్ళతో ఉషారుగా నవ్వుతూ గదిలోకి దొర్లాడు. అతని ప్రతీపదం సగం గార్దభం మాట్లాడినట్లుంటే, సగం కీచురాయి ధ్వనిలాగా వుంది. అతని వెనకాల విజయ గర్వంతో 'మాశారా మజా' అన్నట్లు చూస్తున్న కుర్రాడు, తమ్ముడూ, తదితరూలూ తెల్లపోయారు. ఆ వ్యక్తి ముసిముసి నవ్వులు నవ్వుతూ గజగమనంతో కదుల్తూంటే కింద చెల్లి దడుసుకుంది కాబోలు గుక్క పెట్టింది. నాన్నగారు "ఉరుముతోంకేమిటి మబ్బల్లేకుండా!" అన్నారు. అవి చి॥ రామమోహనరావు తప్పటడుగులు వేస్తే వచ్చిన ధ్వనులన్నమాట!

ఈ వేళ తమ్ముడి పుట్టిన రోజు. అందుకని టీ పార్టీ చేశాడు. పెద్దలని—పెద్దలేమిటి వాడి క్లాస్ మెట్సేరారు—పిలిస్తే రారని, కుర్ర వాళ్ళని పదేళ్ల వాళ్ళని పిలిచాడు. టీ పార్టీకి ముందు ఈఉపన్యాసం. సదరు రామమోహనరావు తమ్ముడు చి॥ మర్కట కిశోరరావు తమ్ముడి సందిగ్ధోచ్చారణలోంచి ఏదో తిండి కలలు పోగు చేశాడు. వాడికి ఆదినుంచీ అదే ఆలోచన కావడం మూలాన (కీడెంచి మేలెంచే మానవ నైజం ప్రకారం) స్వీట్ చేసేందుకు ఎవరూ లేరేమోనని బలమైన అనుమానం సహజంగానే కలిగింది. వాడి అన్నయ్య మైసూరుపాకం చెయ్యడం కనులారా చూసి ఉన్నాడాయె! అందుచేత క్షణం ఆలస్యం చెయ్యకుండా అగ్రజుణ్ణి పిల్చుకొచ్చాడు.

రామమోహనరావు గదిలో ప్రళయ తాండవం చేసేస్తున్నాడు. "నన్నెందుకు పిలిచినారు...నన్నెందుకు...నన్నెం... దుకూ పిలిచీనారూ" అని కీర్తన పాడినట్టు రెట్టించి రెట్టించి మరీ అడుగుతున్నాడు కావు కావు మన్నట్టు.

★ పేరులోననేమి... ★

తమ్ముడికి భయం వేసింది, రామమోహనరావు చావకొడతాడేమోనని. నేను కలకజేసుకోక తప్పింది కాదు. రామమోహనరావు దగ్గరకు వెళ్ళి నవ్వుతూ "మీ దర్శన దౌర్భాగ్యం కలగటం మా దురదృష్టం" అన్నాను ఇంగ్లీషులో. రామమోహనరావు స్నేహ భావంతో నవ్వుతూ "అవునండి అవునండి. నా ఉద్దేశమూ అదేనండి" అన్నాడు. "మీరు కాదనకూడదు. మీరు టీ పార్టీకి ఉండిపోవాలి" అన్నాను. "సరేనండి" అని కుర్చీలో కూలపడ్డాడు. కుర్చీ 'కుయ్' మంది. కాని అది చాలా గట్టి దవటంవల్ల డాక్టరుని తీసుకొచ్చే అవసరం రాలేదు.

"అనంత వసంత శ్యామంత సుమంత ప్రశాంత లతాంత నిశాంత కాంత! ఈ పేరు మాడండి" అన్నాడు తమ్ముడు. వాడా పేరు అసహ్యకరమైన పేర్ల లో చేర్చమంటున్నాడో అందమైన పేరుగా తీసుకోమంటున్నాడో శ్రోతలకి అర్థంకాలేదు. ఏదో అవాలికదా అని, "అవును, అవును" అన్నారు. నాకు నవ్వాగలేదు. తమ్ముడు వాళ్లు తనభావాన్ని అర్థం చేసుకోనందుకు ఎంతో విచారిస్తున్నట్టు కనపడ్డాడు. చివరకు విషాదాన్ని దిగమింగి "ఈ పేరులో సంగీతం ఉందికదూ!" అన్నాడు. "ఉంది! ఉంది!" అన్నారు సభ్యులు. "ఉంది!" "ఉంది" "అలాఉండాలి ప్రజాసహకారం" అన్నాడు తమ్ముడు.

"మీకందరికీ తెలుసు, పేరులో ఎంత మహిమ ఉందో, లోకులకీ తెలుసు—ఆ బారసాలపీటలమీద కూర్చున్న ఆ దురదృష్టవంతుడి తల్లితండ్రులకి తప్ప. పిల్లవాడి దురదష్టం ఉపశమించేందుకో అన్నట్లు వాళ్లు అందరు దేవుళ్ల పేర్లూ స్మరిస్తారు' చిన్నప్పుడు వాళ్లకి ఈ పేర్లు తగిలించిన తమ తల్లితండ్రుల్ని స్మరిస్తారు. ఎదురుగా ఏడుపు మొహాలతో కూర్చున్న పెద్దల్ని చూస్తారు. వీళ్ళందరి పేర్లూ గూడ్సుపెట్టెల్లా ఓదాని వెనకఒకటి తగిలిస్తారు వీళ్లపిల్లలకి. "లాగండ్రా బాబు! లాగండ్రా నయ్న!" అంటారు. వాళ్లు యావజ్జీవం ఆపేరును పళ్లు బిగపట్టి చెమటోడుస్తూ లాగవలసిందే. లాగనివాడు అనాయకుడు అవుతాడు. ఈ పేరు మీరు విన్నారా! 'వీరవెంకట ఆనంద అగ్రమహోదగ్రచినపెదకామరాజుమూర్తి' అనగా V. V. A. V. A. M. P. K. R. మూర్తి. ఇంగ్లీషు భాషలో దాదాపు అన్ని అక్షరాలూ వాడిపేరులోకి రావాలని చూస్తారు. 'వెధవాయికి ఈవిధంగా నేనా ఏబీసీడీలు జ్ఞాపకం ఉంటాయను' కుంటారు కాబోలు!" నాకు నవ్వొచ్చింది. అటువంటిపేరే ఒకటి తమ్ముడికి ఉంది. అది మరీ పొడుగ్గా ఉండడంవల్ల నాకు జ్ఞాపకంలేదు పూర్తిగా. వీడు మొదటిసారి అప్లికేషన్ ఫారం చూసి చాలా నిరుత్సాహ పడ్డాడు. "నేమ్ ఇన్‌ఫుల్" అని చూసి బేజారెత్తిపోయాడు. ఆ 'కాలం' వీడిపేరులో పూర్వభాగంలో నాలుగోవంతుకి సరిపోదు. 'ఏం చెయ్యాలి' అని తీవ్రంగా ఆలోచించాడు. మహాకవుల సలహాలు తీసుకున్నాడు. చివరకు ఓపావుటావు కాగితాన్ని సమద్విఖండనచేసి దానిమీద ముచ్చటగా ఎనిమిది పంక్తుల్లో ఇరికించి ఇరికించి రెండువేపులా (P. T. O. అని రాసి) రాశాడు. ఆ కాగితాన్ని పెద్దలసమక్షంలో అప్లికేషన్ ఫారానికి అంటించి రెండూ కలిపి ఒణుకుతూ పోస్టుచేశాడు.

"మనవాళ్లు ఈ పేర్లు ఎలాపెడతారో నా కర్థంకాదు" తమ్ముడు తనబాధని వెల్లడించాడు. ఓనిమిషం ఆగి "నేను పేరుమార్చుకోవాలనుకుంటున్నాను" అన్నాడు తుపాకి పేల్చినట్టు. మేం కలిసికట్టుగా ఆశ్చర్యపోయాం. "ఏ పేరుపెట్టుకో నేదీ రేపు వెల్లడిస్తాను. టీపార్టీకి తయారుకండు" అన్నాడు.

* * *

"భాషలో తనపేరుకంటే ఇష్టమైనదిఉండదు ఎవరికీని" ఏడుపుగొంతుకతో అన్నాడు తమ్ముడు.

"అలాగే నీ ప్రస్తుతపుపేరంటే అభిమానాన్ని అలవర్చుకోవాలి" అన్నాను.

"ఎలాగేమిటే !" అన్నాడు వాడు.

"ఎలాగేమిటి! నాపేరు గోదావరి ప్రభ్జంత పొడవైనది అబ్బో ఎంతపొడుగైందో! అనుకోవాలి."

"ఏడిశావ్‌లే" అన్నాడు వాడు.

"ఎవరెస్టులాంటి ఎత్తులూ, పసిఫిక్ లాంటి పల్లాలూ కొల్లలు".

"చాల్లెద్దూ! నీకే నాలాంటి పేరుంటే అది కంఠతాపట్టేటప్పటికి తాతలు దిగొచ్చేవారు. నాకు కనుక సులువుగా ఒచ్చేసింది."

"అవును అదీ నిజమే. అందులో కొన్ని పదాలు నాకు నోరుతిరగవు కూడాను" అన్నాను.

తమ్ముడి ఉక్రోషం అవధులు దాటింది. "నా పేరును బుల్‌డోజరుకూడా సాఫీ చెయ్యలేదు. అందుకే దీనికి పింఛనిచ్చేసి కొత్తపేరు సంపాదిస్తాను." అన్నాడు.

"అసలీ పేరు ప్రపోజ్ చేసిందెవరు?" తమ్ముడు అమ్మమ్మని నిలతీసి అడిగాడు. "అంతపెద్దపేరుండడం నాకుమాత్రం ఇష్టంరా నాయనా? నేను ఒక్కపేరే, మీ తాతయ్యది చెప్పాను." తమ్ముడు శాంతించాడు. పెద్దవాళ్ళని ఎవర్నడిగినా '... సూచించాను' అన్నారు ... అలా ఆ దుర్ముహూర్తాన ఏభైన చిన ఏభై పేర్లూ కలిపి వీడినామరూపంలో కూర్చారు. మంచి ఒచ్చింది. 'హనుమంత వీరాం మృత్యుంజయాకార రాజేశ్వర రాత్మజ...' అలా కవితా ప్రవాహంల పోయింది వాడిపేరు.

తమ్ముడికి ఎవరిమీద విరుచుకుప తేలలేదు. విధి చెల్లిని ఆవేశించినట్లు భా దాన్ని భారతీయభాషల్లో పసందైన తిట్ల పోగుచేసి తయారుచేసిన సంకర స. సంతో తిట్టి చావకొట్టాడు చెల్లి కెనడియన్ ఇంజన్‌లా మృదువుగా ఏడవడం మొదలు పెట్టింది. దానికి లంచాలేవో ఆశపెట్టి నమ్మకంకోసం ఎడ్వాన్సుగా జేబులోని పిప్పరమెంట్లన్నీ దాని చేతులోపోసి ఏడుస్తూ చేతులు కడుక్కున్నాడు తమ్ముడు.

"ఒకే రాజా పేరు బాగుండకపోతే నేంరా నువ్వు బావున్నావుగా" అన్నాను.

"అదే ఒచ్చిన బాధ. నా పేరు వినగానే ఏం స్ఫురిస్తుంది?" అన్నాడు వాడు.

"ఆ పేరు సొంతదారుడి ఓపిక, జ్ఞాపకశక్తి" అన్నాను. అది వాడికి నచ్చలేదు.

"నా పేరు మార్చేస్తాను. అది నా రూపానికి తగ్గట్టుండాలి" అన్నాడు.

"అభినవ హనుమంత బాగుంటుంది" అన్నాను.

వాడికి నా మీద ఉండే సదభిప్రాయం పోయింది. "నువ్వూ కుట్రదారుల్లో వాడవే. నా పేరు నేను చూసుకుంటాలే" అన్నాడు. వాడు డ్రాయర్లోంచి ఓ పొడుగు బుక్కు తీశాడు. నా కాశ్చర్యం వేసింది. అందులో ముప్పైమూడుకోట్ల దేవతల పేర్లు, తారల పేర్లూ, దేశవాళీ నాయకుల పేర్లూ, ప్రపంచ ప్రశిల పేర్లూ, పురాణ స్త్రీల పేర్లూ ముద్దుగొలిపే ఒంకర అక్షరాల్లో, ముద్ద సిరాల్లో, కొట్టివేతల్తో, తప్పుల్తో అకారాదిక్రమంలో ఏడుస్తూ కనపడ్డాయి. వాడు తనకు నచ్చిన పేరు వాటిలోంచి ఎన్నుకోవాలి. "భానుమతి పేరు బాగుంటుందికదూ" అన్నాను. "చాలా బాగుంటుంది" అన్నాడు ఉత్సాహంగా; కాని మరుక్షణంలో చప్పబడిపోయాడు. "అది ఆడపేరు" అన్నాడు: "పోనీ పద్మిని" అన్నాను. వాడు కొట్టినంత పని చేశాడు. "అదీ ఆడపేరే"

"అది నీకోసం కాదు. అసలు బాగుందా లేదా?"

"బాగానే ఉంది"

"అయితే పై రెండిటిలో ఏదో ఒకటి ధరించు" అన్నాను.

నాగపూర్ కమలా

"రవి"

"మంచిది. ఆఁ ఆఁ. వ్యవహారం అంతదాకా వచ్చిందన్న మాట" అన్నాడు ప్రొఫెసర్ కిరణశంకర్ అప్రస్తుడై.

ఎదురుగానున్న బుట్టలో పండ్రెండు కమలాపండ్లు చక్కగా పేర్చి వున్నాయి. చక్కని నీలిరుమాలు ఆ బుట్టమీద కప్పి వున్నది. ఆ రుమాలుమీద "సరససాంగత్య సుఖవికాసమునకన్న, దుస్సహ వియోగ భరమె మధురము" అని రంగురంగుల ఊలు దారాలతో కుట్టబడివున్నది. ఎవడో వెధవాయ్! ప్రణయగీతాలు వెలిగిస్తున్నాడు. పీడిసిగ్గు చితక ... అసలు సిసలైన నాగపూర్ కమలా...తాజా పండ్లు - ఆరముగ్గిన పసందైన పండ్లు. పెద్దపెద్దవి. మధురాతి మధురమైనవి. ప్రతిపండు తొడిమవద్దా రెండేసి ఆకులుగూడా వున్నవి. దూరంలో వున్న హృదయాధిదేవత నారాధించడానికై యీ పండ్లను కానుకగా పంపుతారు. ఆహా! ఎంత చక్కనిపండు.

ప్రొఫెసర్ కిరణశంకర్ భార్య కాళిందికి కమలాపండ్లంటే మహాయిష్టమని బహుశా వాడికి తెలిసివుంటుంది. అందుకే ఈ పండ్ల బుట్ట యిక్కడకు చేరింది.

"ఎవరుపంపారు? ఎందుకు పంపారు? కాళిందికీ అతనికీ సంబంధమేమిటి?" అనే ప్రశ్నలు ప్రొఫెసర్ గారి మెదడులో దూరి గ్రుద్దులాడసాగాయి. అతనికి చిరాకుఎక్కువైనది.

నౌకరునుపిలిచి "ఈపండ్లబుట్ట యిక్కడికెలా వచ్చింది?" అని ప్రశ్నించాడు.

"నాకు తెలియదు హుజూర్. ఎవరో ఒక యువకుడువచ్చి అమ్మగారికి సలాము పెట్టి ఈబుట్ట యిచ్చాడు."

"ఇంకేమైనా యిచ్చాడా?"

"నీలిరంగు కవరొకటి యిచ్చాడు."

"ఎక్కడున్నదది?"

"అమ్మగారు తమపెట్టెలో పెట్టి తాళము వేసుకొని బజారుకు వెళ్ళారు."

"బజారుకు వెళ్లిందా?" అవునుమరి తప్పకుండా వెడుతుంది. మరల అతనికేదో బహుమానం తీసుకొనిరావడానికై వెళ్లివుంటుందనుకున్నాడు ప్రొఫెసర్ మనసులో. ప్రొఫెసర్ హృదయం ఆరాటపడజొచ్చింది. అతనికి కోపంగూడా వచ్చింది.

ఈ రోజులలో చదువుకొన్న పిల్లలను పెండ్లిచేసుకుంటే యిదే అవస్థ. కామ సంబంధమైన కథలు చదువుతారు. పిచ్చి పిచ్చి సినిమాలన్నీ చూచి సినిమాతారల్లా తయారుకావాలనుకుంటారు. ప్రేమ వికృతిని ప్రదర్శించే చవకబజారు సినిమాలంటేనే వీరికి యెక్కువ అభిమానం. అనేకమంది వ్యక్తులతో స్నేహంచేస్తారు. ఎవరినో ఒకరిని ప్రేమిస్తారు. పరిస్థితు లనుకూలంగాలేక యింకొకరిని వివాహమాడతారు. ఇందుచే వియోగదుఃఖంతో జీవితాంతం యిరువురూ కుమిలి కుమిలి యేడుస్తూంటారు.

వీళ్లకు సిగ్గూ శరమూ లేదనుకుంటాను. పెండ్లి అయిన తరువాతనైనా కట్నాలు కానుకలు పంపగూడదనే జ్ఞానం వీళ్లకు లేదనుకుంటాను. ఈ వెధవెవడో పెండ్లికాక ముందు కాళిందిని ప్రేమించి వుండవచ్చు. పెండ్లి అయినతరువాతి యిలా పండ్లబుట్టలు పంపవచ్చా? ఛా! ఛా.

అయితే కాళింది నన్నెందుకు వివాహమాడింది? నేనామెనేమీ బలవంతపెట్టలేదే? ఆమెతండ్రి నావద్దకు వచ్చాడు. "నాకొక్క కుమార్తె వున్నది. నేను బారిష్టరునై సంపాదించిన ఆస్తిఅంతా ఆమెదే. ఈ సంవత్సరమే బి. ఏ. గూడా ప్యాసయింది. సంగీతము, కుట్టుపని మొదలైనవి గూడా వచ్చు. 'మీ రిరువురూ చిలకాగోరువంకల్లా కలిసిమెలసి మాయింట్లో తిరుగుతుంటే చూడాలనివున్నది' అన్నాడు. నేను సరేనన్నాను. అందుచేత నాకీప్రాయశ్చిత్తం జరిగింది.

ఈబుట్ట యివ్వాళ నాకండ్ల బడింది. నాకు తెలియకుండా ఉత్తరాలు యెన్నాళ్లనుండి నడుస్తున్నవో? బహుశా రహస్యంగా యిరువురూ అప్పుడప్పుడూ కలుసుకొంటూ వుంటారుగూడా. అటు నేను కాలేజీకి వెళ్ళి రిసెర్చి లేబరేటరీలో మునిగిపోగానే యిక్కడ కాళింది — ఛీ. ఛీ. ఎంతటి కృతఘ్నురాలు. నేనామెను యెంతగానో నమ్మానే! ఆమె చేయవలసిన పనియిదేనా? ఓరి భగవంతుడా! ఈవిషపాత్ర నాకెందుకిచ్చావయ్యా! నాకంటే దౌర్భాగ్యుడింకెవరూ నీకు కనిపించలా?

అంతకంతకూ ప్రొఫెసరుగారికి కోపం యెక్కువ కాజొచ్చింది. కుర్చీమీదనుండి లేచాడు. గదిలో అటూ యిటూ పచార్లు చేయసాగాడు. సిగరెట్ ముట్టించాడు. దాని నవతల పారేశాడు. మరొకటి ముట్టిం

(55-వ పేజీ చూడండి)

"ఎవరూ రోడ్డుమీద ఉమ్మెయ్యక్కర్లేదు" అన్నాడు వాడు.

"ఎలకూచి బాల సరస్వతి లేదూ...దయానంద సరస్వతి లేదూ" అన్నాను.

"వాకు ఆడపేరొద్దు. వాళ్లు గొప్పవాళ్లు ఏ పేరున్నా చెల్లుతుంది. అలెగ్జాండరు తన పేరు అక్కుపక్షి అని మార్చుకున్నా అతని విగ్రహాలు చెక్కడం మానరు" అన్నాడు వాడు.

ఐదు నిమిషాలు గడిచాయి.

"నా పేరు విన్నవాళ్లు నేనెలా వుంటానో చెప్పెయ్యాలి. అలావుండాలి నా పేరు" ఒక పేరు చెప్పి.

"ఇదిచూడు, ఇది చూడగానే నిత్యం నాట్యంచేసే వ్యక్తి పరికిణీ వోయినా మెలికలు తిరుగుతూ చేతులుతిప్పే అబ్బాయి జ్ఞాపకం వొస్తాడుకదూ. అది నీకు సరిపోతుంది" అన్నాను.

"ఏడిశావ్ లే" అన్నాడు. నాకు పుస్తకమంతా తిరగేసి ఓ పది మధురాతిమధురమైన పేర్లు పోగుచేశాడు. "రామమోహన్, నాగరాజారావు, శ్రీనివాసరావు, నళిని, రజని, శశికాంత్, కమలాకర్..." వాటినన్నిటినీ కలిపి కష్టపడి ఓ పేరు తయారుచేశాడు.

"వెధవా! ఈ పేరుమాత్రం ఘర్లాంగు పొడుగు లేదూ! నీ కిష్టమైతే సరి! అందుకే తా వలచింది రంభ, తా మునిగింది గంగ అన్నారు" అన్నాను.

'అయితే నేనుపంపే ప్రతికథకీ నాపేరు కోసం ఓ అర్ధకాలం కేటాయించవలసిందేనా!' అన్నాడు హీనస్వరంతో.

ఇదిజరిగి పదేళ్లయింది. వాడిప్పుడు తన పేరు పూర్తిగా సగర్వంగా చెప్పుకుంటాడు. వాడికథల్లో పేర్లుకూడా మధురంగా వుండాలని చూడుడు. వాడిపెన్నేమే అటువంటిది. "ముష్టిశ్రీ!" ఆ పేరు మీరూచూసేవుంటారు. అందుకే అనుభవం చక్కనిగురువు అంటారు.

★